# కాంగ్రెస్‌ను ఎవరూ నమ్మరు

- పొరపాటున ఓటేస్తే 3గంటల కరెంటే
- కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులతో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కోస్గి, అక్టోబర్ 28 : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీనే ప్రజలు నమ్మే పరిస్థితుల్లోలేరని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేదర్‌రెడ్డి అన్నారు. శనివారం గుండుమాల్ మండలానికి చెందిన 300 మంది కాంగ్రెస్ పార్టీని విడి ఎమ్మెల్యే పట్నం సమక్షంలో బీఆర్‌ఏస్ పార్టీలో చేరారు. అనంతరం ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడుతూ టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సంగతి ప్రజలందరికీ తెసున్నారు. 9ఎండ్లు ఎమ్మెల్యేగా ఉండి 9 సార్లు కూడా గ్రామాల్లో పర్యటించలేదన్నారు. 9 ఏండ్లలో నియోజకవర్గంలో ఏలాంటి అభివృద్ధి చేయాలేదన్నారు. 2018 ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తిసుకుంటానన్న రేవంత్‌రెడ్డి మళ్లీ ఏమొఖం పెట్టుకొని కొడంగల్‌లో పోటీ చేసేందుకు వస్తున్నాడన్నారు. ఇక్కడి నుంచి పోటీ చేసుందుకు వస్తున్నా ఆయన మాత్రం జనం వద్దకు రాకుండా ఇక్కడి నాయకులను పంపించి మాజీ సర్పంచ్‌లను, సర్పంచ్‌లను రూ.15లక్షలు ఇచ్చి కొనుగోలు చేస్తునడన్నారు. మద్దూర్ మండలానికి చెందిన 5మంది సర్పంచులను కొనుగోలు చేశాడన్నారు. ఒక సర్పంచ్ కాంగ్రెస్‌లోకి పోతే చెనంపల్లి గ్రామస్తులంతా బీఆర్ఎస్‌లో చేరారన్నారు. పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే కర్ణాటక రాష్ట్రంలా ఇక్కడ కూడా 3 గంటల కరెంటు ఇస్తారన్నారు. రైతుల పొట్టకొట్టాలిన కట్ర చేస్తున్న కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో గ్రంథా లయ సంస్థ జిల్లా చైర్మన్ శాసం రామకృష్ణ, జెడ్పీటీసీ ప్రకాశ్‌రెడ్డి, ఎంపీపీ మధుకర్ రావు, పీఏసీసీఎస్ చైర్మన్ భీంరెడ్డి, బీఆర్‌ఏస్‌మండల అధ్యక్షుడు హన్మంతురెడ్డి, ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

## గడపగడపకూ సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే ఎస్.ఆర్.రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి



పేట పట్టణంలో ప్రచారం చేస్తున్న స్వాతిరెడ్డి

నారాయణపేట, అక్టోబర్ 28: సీఎం కేసీఆర్ నేతృత్వంలో గడపగడపకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 15వ వార్డులో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరించారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రస్తుతం ఇస్తున్న పింఛన్లను విడుతల వారిగా పెంచుతూ రూ.5,016 ఇస్తామని, దివ్యాంగుల పింఛన్‌లను రూ.6,016 అందజేస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి, కౌన్సిలర్లు రాజేశ్వరీ, శిరీష, అనిత, ఏఎంసీ డైరెక్టర్ నారాయణమ్మ, మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు చంద్రకాంత్, శివరాంరెడ్డి, సరాఫ్‌నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షిని ఆదర్శంగా తీసుకోవాలి

- అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్



వాల్మీకి చిత్రపటానికి పూజలు చేస్తున్న అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్

నారాయణపేట టౌన్, అక్టోబర్ 28: రామాయణాన్ని రచించిన మహర్షి వాల్మీకిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ అన్నారు. వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాల్మీకి రామాయణాన్ని రచించి మహర్షి అయ్యాడని, ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ అధికారి కృష్ణమాచారి, జెడ్పీ సీఈవో శైలజ, ఎస్‌డీసీ రాజేందర్‌గౌడ్, వ్యవసాయశాఖ అధికారి జాన్‌సుధాకర్, డీపీఆర్వో రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి కృష్ణమాచారి

నారాయణపేట టౌన్, అక్టోబర్ 28: వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి కృష్ణమాచారి అన్నారు. శనివారం వసతి గృహ సంక్షేమ అధికారులతో నిర్వహించిన సమావేశం లో మాట్లాడారు. వసతి గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థులకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. విద్యార్థులకు అందించే ఆహారంలో మెనూ పాటించాలన్నారు. అనంతరం ఇటీవలే మృతి చెందిన రిటైర్డ్ జిల్లా బీసీ సంక్షేమశాఖ అభివృద్ధి అధికారి రాజయ్య ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. కార్యక్రమంలో వసతిగృహ సంక్షేమ శాఖ అధికారులు మంజుల, రేణుక, మసూద్ తదితరులు పాల్గొన్నారు.

## కండెక్టర్‌పై మారణాయుధాలతో దాడి

దామరగిద్ద, అక్టోబర్ 28: మండంలోని మొగల్‌మడ్క గ్రామానికి చెందిన టిఎస్‌ఆర్‌టీసీ కండెక్టర్ జగదీశ్‌పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసిన ఘటన శనివారం చోటు చేసుకున్నది. స్థానికుల కథనం మేరకు జగదీశ్ విధులకు వెళ్లడా నికి మొగల్‌మడ్క గ్రామం నుంచి మధ్యాహ్నం తమ గ్రామానికి చెందిన ఓ యువకుడి బైక్‌పై వెళ్తున్న క్రమంలో గ్రామం బయట ఆపిన కారులో నుంచి దిగిన గుర్తు తెలియని వ్యక్తులు ఒక్క సారిగా మారణాయుధాతో దాడి చేశారు. చుట్టు ప్రక్కల వాళ్ల రావడంతో దుండగులు కారులో పరారయ్యారు. చికిత్స నిమిత్తం మద్దురు దవాఖానాకు తీసుకువెళ్లగా పరిస్థితి విషమించడంతో మహబూబ్‌నగర్ జిల్లా దవాఖానకు తరలించారని తెలిపారు.

## నిరంతరం పర్యవేక్షించాలి

- కలెక్టర్ శ్రీహర్ష



సిబ్బందికి సూచనలిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, అక్టోబర్ 28: ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంను శనివారం ఆయన పరిశీలించారు. సీవిజిల్‌కు, టోల్‌ఫ్రీ నెంబర్ 1950కు వచ్చిన ఫిర్యాదులను, పరిష్కార వివరాలను అడిగి తెలుసుకున్నా రు. ఎంసీఎంసీ కమిటీ నిర్వహణ తీరును, టీవీల్లో వివిధ ఛానళ్లలో వస్తున్న వార్తా ప్రసారాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 9 నుంచి నేటి వరకు సీవిజిల్స్‌కు 38, ఆన్‌లైన్ ఎన్‌జీఆర్ఎస్ ద్వారా 19 ఫిర్యాదులు వచ్చాయన్నారు. సామాజిక మాధ్యమాల్లో అసత్య వార్తలు, బల్క్ ఎస్ఎంఎస్‌లపై దృష్టి పెట్టాలన్నారు. దినపత్రికలో వస్తున్న చెల్లింపు వార్తలను కమిటీ సభ్యులు క్షుణంగా పరిశీలించాలన్నారు. ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనల అనుమతులు సకాలంలో మంజూరు చేయాలన్నారు.

## బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి

కోస్గి, అక్టోబర్ 28 : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే కోస్గి మున్సిపాలిటీ అభివృద్ధి చెందిందని మున్సిపల్ చైర్ పర్సన్ మ్యకల శిరీష అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 15వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహంచి కారు గుర్తుకు ఓటువేసి పట్నం నరేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు మ్యకల రాజేశ్ నాయకులు నటరాజ్, బాలు, కుమ్మరి అంజిలయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

ఊట్కూర్, అక్టోబర్ 28: ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా అదనపు ఎస్పీ నాగేంద్రుడు సూచించారు. శనివారం మండలకేంద్రంతో పాటు మల్లేపల్లిలో పోలీసులు రోడ్లపై కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ..ప్రజల్లో ఆత్మ విశ్వాసం పెంపొందించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై గోకరి, కేంద్ర సాయుధ బలగాలు, పోలీస్ సబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓటెయ్యాలి

- బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

నారాయణపేట టౌన్, అక్టోబర్ 28: పట్టణంలో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్తీక్, సుభాష్ అన్నారు. శనివారం పట్టణంలోని 2, 7, 12తో పాటు ఇతర వార్డులలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టణం మరింతగా అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి ఎస్.రాజేందర్‌రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీ అందించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాంరెడ్డి, దేవరాజ్, సీతారాములు, ఆనంద్ పాల్గొన్నారు.

### మరికల్ మండలంలో..

మరికల్, అక్టోబర్ 28 : నారాయణ పేట నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని జెడ్పీవైస్ చైర్‌పర్సన్ గౌని సురేఖారెడ్డి అన్నారు. శనివారం ఆమె మండల కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే మండలంలోని పల్లెగడ్డ, ఇబ్రాహీంపట్నం, ఎలిగండ్ల, రాకొండ, మాద్వార్, అప్పంపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవికుమార్, సర్పంచ్ కస్పే గోవర్ధన్, ఎంపీటీసీ గోపాల్, ఉప సర్పంచ్ శివకుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతయ్య, నాయకులు హన్మిరెడ్డి, రామస్వామి, బసంత్, శ్రీనివాసులు, బీ ఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు గొల్ల రాజేశ్‌యాదవ్, మండల కోఆప్షన్ సభ్యుడు మతీన్, జగదీశ్, కొండారెడ్డి, కృష్ణయ్య, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

### ధన్వాడ మండలంలో..

ధన్వాడ, అక్టోబర్ 28 : కాంగ్రెస్ , జీజేపీ పార్టీలకు ఓటే స్తే అభివృద్ధి అధోగతి పడుతుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ ఎం.వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గున్మక్ల, కిష్టాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సునీల్‌కుమార్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, గండిబాలరాజ్, ఎంపీటీసీ కడపయ్య, కేశవరెడ్డి, గంగాధర్, శ్రీనివాసులు, బాలయ్య, శ్రీనివాసులు, పాల్గొన్నారు.

### కోయిలకొండలో...

కోయిలకొండ అక్టోబర్ 28 ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీ.కృష్ణయ్య కోరారు. శనివారం మండల కేంద్రంలోని వీరన్న కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు ఖాజా, నాయకులు రాజ్‌కుమార్, నారాయణగౌడ్, రాజు, శేఖర్, లక్కిగౌడ్, నాగేశ్, రాములు, చోటు, నర్సిములు, వడెన్న, రవి, బాలు, రామస్వామి,శంకర్ తదితరులు పాల్గొన్నారు.



మరికల్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నారాయణపేటలో ..



కోయిలకొండలో..